క్లుప్తంగా

అన్నదానానికి విరాళం



దోమకొండ: మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయ శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి దోమకొండ మండల కేంద్రానికి చెందిన సీడీసీ మాజీ చైర్మన్ ఐరేని నర్సయ్య బుధవారం రూ.51,116 అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు సిద్ధారెడ్డితో పాటు కమిటీ ప్రతినిధులకు ఆయన నగదును అందజేశారు. తన కూతురు శివాని పేరు మీద విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నర్సయ్యను శాలువాతో సన్మానించారు. ఆలయ కమిటీ డైరెక్టర్‌లు వెంకటేశం, రమేష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్సారెడ్డి, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బొరెడ్డి కిషన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతకు ఎమ్మెల్యే నివాళి



నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మల్లికార్జున్ అప్ప షెట్కార్ చిత్రపటానికి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మల్లికార్జున్ అప్ప షెట్కార్ లేని లోటు పార్టీకి తీరని నష్టమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకోటి మనోజ్ కుమార్ పటేల్, మల్లికార్జున్, విఠల్‌రెడ్డి, శివానంద్, సాయాగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్ ఎంఈవోగా డి.వెంకటేశ్వర్లు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంఈవో అమర్‌సింగ్ గత నెలలో పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో సింగితం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లును ఎంఈవోగా నియమిస్తూ విద్యాశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటేశ్వర్లును మహమ్మద్‌నగర్ మండల పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పీఆర్టీయూ మహమ్మద్‌నగర్ మండల అధ్యక్షుడు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, నాయకులు సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

రక్తదాతలకు సన్మానం



కామారెడ్డి అర్బన్: జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా అత్యవసరంలో డెంగీ రోగులకు ప్లేట్‌లెట్స్‌ను అందజేస్తున్న దాతలు బద్దం నిశాంత్‌రెడ్డి, లక్కబత్తిని రవికుమార్‌లను బుధవారం ఘనంగా సన్మానించారు. కామారెడ్డి రక్తదాతల సమూహం, ఐవీఎఫ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దాతలను సన్మానించారు. ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు, జిల్లా చైర్మన్ చంద్రశేఖర్, రక్తదాతల సమూహం అధ్యక్షుడు జమీల్ హైమద్, ప్రతినిధులు వేదప్రకాష్, అనిల్‌కుమార్, వెంకటరమణ, గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి ఎస్సైకి అభినందన



కామారెడ్డి క్రైం: జిల్లాలోని రామారెడ్డి ఎస్సైగా పని చేస్తున్న ఆర్.లావణ్య ఇటీవల విడుదలైన గ్రూప్–1 ఫలితాల్లో బీసీ వెల్ఫేర్ శాఖ జిల్లా అధికారి ఉద్యోగాన్ని సాధించారు. బుధవారం ఆమె జిల్లా పోలీసు కార్యాలయానికి విచ్చేసి ఎస్పీ రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రూప్–1 సాధించిన లావణ్యను ఎస్పీ శాలువాతో సత్కరించి అభినందించారు. నేటి యువత ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఉత్తమ సేవలు అందించి తనదైన ముద్ర వేసుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



రామారెడ్డి: వాతావరణంలో మార్పులకనుగుణంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని అన్నారం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు మానస ప్రజలకు సూచించారు. బుధవారం అన్నారం పీహెచ్‌సీలో రోగులకు వ్యాధులపైన అవగాహన కల్పించారు. పలువురిని పరీక్షించి అవసరమైన వారికి మందులను అందించారు.



కోనాపూర్‌లో.. మహిళా సమాఖ్య సభ్యులు



నర్వలో..



నర్సింగ్‌రావ్‌పల్లిలో..

దళారులను నమ్మి మోసపోవద్దు

సాక్షి నెట్‌వర్క్: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అధికారులు సూచించారు. బుధవారం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల వరి కొనుగోలు కేంద్రాలను అధికారులు, స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరి ఏ–రకం ధాన్యం క్వింటాలు రూ.2,389, బి–రకం రూ.2,369 చెల్లిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యాన్ని శుభ్రపర్చి, 17 శాతంలోపు తేమ ఉండేలా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని పేర్కొన్నారు.



పుల్కల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు



గుండారంలో..



మాందాపూర్‌లో..



గాంధారి ఏఎంసీలో..



కుర్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో..



గోపాల్‌పేటలో ఐకేపీ ఆధ్వర్యంలో..



బీర్కూర్ మండలం భైరాపూర్‌లో..

క్రికెట్ టోర్నీ ప్రారంభం



పాల్గొన్న క్రీడాకారులు, నిర్వాహకులు

బీబీపేట: మాందాపూర్‌లో బుధవారం గ్రామ స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో కీ.శే. అంకాలపు రాములు జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, హరీష్ యాదవ్, వెంకటరమణ, మహిపాల్ రెడ్డి, యువకులు, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

రామ రామ రామ ఉయ్యాలో..



బీబీపేటలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బీబీపేట: రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ మహిళలు పాడుతూ ఆడారు. మండల కేంద్రంతో పాటు తుజాల్‌పూర్, శేరిబీబీపేట గ్రామాల్లో బుధవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

నేడు పలు చోట్ల రావణ ప్రతిమ దహనం



మద్నూర్‌లో తయారు చేస్తున్న రావణుడి ప్రతిమ



గర్గుల్‌లో ఏర్పాటు చేసిన రావణ ప్రతిమ వద్ద ఉత్సవ కమిటీ ప్రతినిధులు

కామారెడ్డి రూరల్/మద్నూర్: దసరా పండుగ సందర్భంగా గురువారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల రావణ ప్రతిమ దహన కార్యక్రమం జరుగనుంది. ఈ సందర్భంగా ఏర్పాట్లను దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నారు. కామారెడ్డి మండలం గర్గుల్‌లో, ఇస్రోజీవాడిలో, మద్నూర్ మండల కేంద్రంలో రావణ దహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దసరా ఉత్సవ కమిటీ చైర్మన్లు చింతల రవితేజ గౌడ్, చెన్నాల అనిల్ రెడ్డి, ఇతర నేతలు వేర్వేరుగా తెలిపారు. అలాగే ఈ సందర్భంగా జానపద కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు.

ముగిసిన కబడ్డీ టోర్నమెంట్

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): బొల్లారంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. గత నెల 30, ఈ నెల 1వ తేదీలలో గ్రామానికి చెందిన ఆర్ల బాబు, బేస్ల కుమార్, శెట్టి బాబు, నీలకంతం విఠల్, కల్లంపేట కృష్ణ గ్రామంలో కబడ్డీ టోర్నీ నిర్వహించారు. 45 జట్లు పాల్గొనగా మొదటి స్థానంలో బొల్లారం జట్టు, రెండో స్థానంలో గుడివెనకతండా జట్టు నిలిచాయి. మొదటి స్థానంలో నిలిచిన బొల్లారం జట్టుకు రూ.20 వేలు, రెండో స్థానంలో నిలిచిన గుడివెనకతాండ జట్టుకు రూ.10 వేల నగదును అందజేశారు. టోర్నీ నిర్వహించిన పీఈటీలు సుకుమార్ గౌడ్, నరేష్‌రెడ్డితోపాటు ఇతర పీఈటీలను గ్రామస్తులు సత్కరించారు. గ్రామపెద్దలు కల్లంపేట సాయిలు, బద్దిగారి ప్రభుగౌడ్, గడ్డం ప్రభునారాయణ, కర్ణం రవి, వడ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మొదటి స్థానంలో నిలిచిన బొల్లారం జట్టు

పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎంపీడీవో నరేష్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, మూత్రశాలలు, వెంటిలేషన్ తదితర వసతులు పరిశీలించినట్లు తెలిపారు. వసతుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

తాడ్వాయి జీపీవో కార్యవర్గం ఏర్పాటు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల గ్రామ పాలన అధికారుల(జీపీవో) నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.నారాయణరావు(తాడ్వాయి), ఉపాధ్యక్షుడిగా ఎ.భాస్కర్, కార్యదర్శిగా జి.శ్రీకాంత్, కోశాధికారిగా డి.అశోక్, సలహాదారులుగా ఎస్.స్వప్న, జి.స్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సదాశివనగర్ కార్యవర్గం ఎన్నిక



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల గ్రామ పాలన అధికారుల నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గ్యార సాయిలు(యాచారం), ఉపాధ్యక్షుడిగా కారంపూరి శ్రీనివాస్(సదాశివనగర్), ప్రధాన కార్యదర్శిగా సంఫీు స్వామి(భూంపల్లి), సంయుక్త కార్యదర్శిగా మన్నె మౌనిక (కుప్రియాల్), కోశాధికారిగా ముదాం శ్రీకాంత్(మర్కల్), సలహాదారులుగా నవీన్, బాలకృష్ణ, రాజేశ్వర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ.. జీపీవోల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

పేదోళ్లు కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలి



బీర్కూర్‌లో దుస్తులు పంపిణీ చేస్తున్న మున్నూరుకాపు ఉద్యోగులు

బాన్సువాడ రూరల్: పేదవారు కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలని మున్నూరుకాపు ఉద్యోగ సంఘం నాయకులు కంఠం అంబయ్య అన్నారు. బుధవారం ఆయన బీర్కూర్‌లో పలువురు నిరుపేదలకు ఆయన దుస్తులు పంపిణీ చేసి మాట్లాడారు. మున్నూరు కాపుల అభివృద్ధి, సంక్షేమంతో పాటు సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మేకల గాలు పోచమ్మ గుడి వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, విఠల్, ఇంగు రాములు, అవారి గంగారాం, ప్రకాష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కుంకుమ పూజలు.. యాగాలు.. అన్నదానాలు



ఎల్లారెడ్డి: హిందూసేన దుర్గామాత మండపం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



రామారెడ్డిలోని గాంధీ యువజన సంఘం ఆధ్వర్యంలో..



తిర్మలాపూర్‌లో పూజలు చేస్తున్న భవాని మాలధారణ స్వాములు



జనగామలో..

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తొమ్మిది రోజులుగా అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. బుధవారం అమ్మవారు మహిషాసురమర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు మండపాల వద్ద కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. భజన కీర్తనలు ఆలపించారు. పలు చోట్ల అన్నదానాలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



అన్నాసాగర్‌లో దుర్గామాత మండపం వద్ద దీపోత్సవం



కామారెడ్డి అర్బన్ త్రిశక్తి ఆలయంలో చండీ హోమం పూర్ణాహుతి నిర్వహిస్తున్న వేదపండితులు



సదాశివనగర్‌లో పద్మశాలి దుర్గామాత మండపం వద్ద భజన కీర్తనల ఆలాపన



దేవునిపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



కామారెడ్డిటౌన్ రాజరాజేశ్వరి ఆలయంలో చండీ హోమం



బూర్గుల్‌లో ..



వెంకటాపూర్ తండాలో మహిషాసురమర్దినిగా..



దోమకొండలో..



భిక్కనూరులో మాజీ సర్పంచ్ తున్కి వేణు ఆధ్వర్యంలో అన్నదానం

పాఠశాలకు డెస్కుల పంపిణీ



లింగంపేట(ఎల్లారెడ్డి): శెట్పల్లి ప్రాథమిక పాఠశాలకు ఉద్యోగ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో బుధవారం డెస్కులు, డ్రెస్సులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఉద్యోగ, విద్యావంతులు ఏకమై రూ.లక్ష జమ చేసుకొని ప్రాథమిక పాఠశాలకు, విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఫర్నిచర్, డ్రెస్సులు కొనుగోలు చేసి అందజేశారు. హెచ్‌ఎం శ్యామల, అనురాధ, రాములు, సర్దార్, అట్టెం పర్వయ్య, ఆముదాల భానుశంకర్, అట్టెం రాములు, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ ఒంటరి మహిళలకు ధ్రువపత్రాలు ఇవ్వాలి



లింగంపేట(ఎల్లారెడ్డి): మైనార్టీ ఒంటరి మహిళలకు ధ్రువపత్రాలు వెంటనే ఇవ్వాలని బుధవారం మైనార్టీ నాయకులు లింగంపేట తహసీల్దార్ సురేష్‌ను కోరారు. ఈమేరకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అఫ్రోజ్, మోహిద్, ఫతియోద్దీన్, రఫియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లియాఫీ వ్యవస్థాపక దినోత్సవం

కామారెడ్డి అర్బన్: భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య(లియాఫీ) 61వ వ్యవస్థాపక దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచారు. ఎల్ఐసీ కామారెడ్డి బ్రాంచిలో నిర్వహించిన కార్యక్రమంలో లియాఫీ బ్రాంచి అధ్యక్షుడు కదం నారాయణ రావు జెండాను ఎగురవేశారు. బ్రాంచి మేనేజర్ ఎస్.కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై ఏజెంట్ల ఐక్యతను ప్రశంసించారు. లియాఫీ నేతలు మాట్లాడుతు.. బీమా ప్రీమియంపై జీఎస్టీ రద్దుకు పదేళ్లుగా చేసిన పోరాటాలను గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎల్ఐసీలో వంద శాతం విదేశీ పెట్టుబడులు రాకుండా అడ్డుకోవాలన్నారు. లియాఫీ ప్రతినిధులు ప్రదీప్‌చంద్ జైన్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

లియాఫీ పతాకాన్ని ఎగురవేస్తున్న ఏజెంట్లు